జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఖమ్మం

ఆదివారం | 27 | ఏప్రిల్, 2025 | పేజీలు 6



# పశువైద్యుల సేవలు ఎంతో గొప్పవి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## ప్రపంచ పశువైద్య దినోత్సవంలో పాల్గొని, రక్త దానం చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పశు పాలకులకు మార్గదర్శకులుగా, మూగ జీవాల పాలిట ప్రాణ దాతలుగా, జీవవైవిధ్యంలో కీలక పాత్ర పోషించే పశువైద్యుల సేవ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే నని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం స్థానిక డిపిఆర్సీ భవనంలో ఏర్పాటుచేసిన ప్రపంచ పశువైద్య దినోత్సవంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, అక్కడ ఏర్పాటుచేసిన రక్త దాన శిబిరంలో కలెక్టర్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మానవాళికి ప్రత్యక్షంగా ఉపయోగపడే పశువుల ఆరోగ్యానికి పశువైద్యులు, పశువైద్య శాస్త్రవేత్తలు అందిస్తున్న బహుళసేవలను మననం చేసుకునేందుకు ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో చివరి శనివారాన్ని ప్రపంచ పశువైద్య దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. మన దేశంలో గ్రామీణ ప్రజల ముఖ్య జీవనాధారం వ్యవసాయమని, దీంతోపాటు పశుపోషణ వారి మనుగడలో కీలకమైనదని అన్నారు. వ్యవసాయంతో పాటు, వ్యవసాయ ఆధారిత పనులు చేసే సాంప్రదాయం మన దేశంలో ఉండేదని, వ్యవసాయంలో వాతావరణం, ఇతర ప్రతికూల పరిస్థితుల్లో నష్టం

- మిగతా 2లో




# నూతన ఆర్.ఓ.ఆర్. - భూ భారతి చట్టంతో సమస్యలు పరిష్కారం

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

డిజిపిఎస్ సర్వేతో నూతన భూ కొలతలు

భూ హక్కుల రికార్డుపై అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే వ్యవస్థ ఏర్పాటు

కొనిజర్లలోని శ్రీరామ కళ్యాణ మండపంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్

3 లో



# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కందాల

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వ నియంత పోడకలను ప్రజలు గమనిస్తున్నారని, తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడాన్ని ప్రజలంతా గమనించాలని, సామాజిక నేపథ్యం నుండి ఉద్యమ అవసరంగా 2007లో తెలంగాణ తల్లి రూపాన్ని తీర్చిదిద్దుకున్నామని కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, రాజారాం గ్రామాలలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధు పర్యటించారు. ముందుగా బచ్చోడు గ్రామంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన విగ్రహం కాకుండా, బిఆర్ఎస్ హయంలో తెలంగాణ ప్రభుత్వంలో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ నియంత పోడకలను ప్రజలు గమనించాలని సూచించారు. రెండో ఏడాది కావస్తున్న, ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందక ఆదరణ కోల్పోయిన ప్రభుత్వమని విమర్శించారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చడాన్ని ప్రజలంతా గమనించాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ స్ఫూహను మరిపించడానికి పరాయి పాలకులు అన్నిరకాలుగా ప్రయత్నించారు. దానికి విరుగుడుగా తెలంగాణ తల్లి ఆవిర్భవించిందని, మేధావులు, కవులు, కళాకారులు యోచించి, చర్చించి తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక, సామాజిక నేపథ్యంలోంచి ఉద్యమ అవసరంగా 2007లో తెలంగాణ తల్లి రూపాన్ని తీర్చిదిద్దుకున్నాం. ఆ రూపాన్ని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడం అనవసరమని ఆయన మండి పడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూపొందించిన విగ్రహాన్ని ఈ బచ్చోడు గ్రామంలో ఏర్పాటుచేసిన, కుమ్మరి కుంట్ల రామకృష్ణ, తోట శ్రీను, జక్కుల యాదగిరి, అనపర్తి కొండలు, అంగిరేకుల రమణ ఈ విగ్రహా కమిటీ సభ్యులకు ప్రతేక అభినందలు తెలిపారు. అనంతరం రాజారాం గ్రామంలో కొత్తగా నిర్మించిన బిఆర్ఎస్ దిమ్మేను ప్రారంభించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతా మధు

-మిగతా 6లో

## వరంగల్ సభకు అధిక సంఖ్యలో తరలి రండి

జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మధు



## గాలి దుమ్ములుకు తెగిపోయే విద్యుత్ లైన్లు, విరిగిపోయే పోల్స్ తక్షణమే పునరుద్ధరణ చేపట్టాలి

విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసా చారి



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లాలో వివిధ మండలాలలో చేపట్టిన విద్యుత్ లైన్ల నిర్మాణ పనులు పురోగతిపై, గాలి దుమ్ములు సంభవించినప్పుడు విద్యుత్తు సరఫరా అంతరాయాలకు తక్షణమే స్పందించి పునరుద్ధించుటకు, నిన్న రాత్రి పొద్దుపోయే వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న డివిజనల్ ఇంజనీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు, అకౌంట్స్ ఆఫీసర్స్ లతో ఇనుగుర్తి శ్రీనివాసాచారి, సూపర్ ఇంటెండింగ్ ఇంజనీర్ "సమ్మర్ యాక్షన్ ప్లాన్ " పై విస్తృత సమీక్ష చేసి మార్గదర్శకాలను నిర్దేశించడం జరిగింది. ముఖ్యముగా వేసవి కాలం దృష్ట్యా గాలి దుమ్ములు సంభవించినప్పుడు విద్యుత్ సరఫరా లో జరిగే అంతరాయాలకు తక్షణమే స్పందించి పునరుద్ధించుటకు యాక్షన్ ప్లాన్ తయారు చేశారు. సిబ్బంది నిర్దేశించిన హెడ్ క్వార్టర్ లో ఉండేలా ఆదేశించడం మరియు కావాల్సిన సామానులు, రవాణా నిరంతరం సిద్ధంగా ఉండేలా ప్రణాళిక చేయడం జరిగింది. వీటికి తోడుగా, ప్రత్యేక "ఎమర్జెన్సీ రిస్టోరేషన్ టీమ్లను" కూడా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకున్నారు. దఅంతేగాక , ఇంతవరకు. పంటలు సాగు బడి లో ఉండడంతో పెండింగ్ లో ఉన్న వివిధ లైన్లను, ఇప్పుడు యుద్ధ ప్రతిపాదికన కొనసాగించాలని, వర్షాకాలంలోపు నిర్మాణము పూర్తి చేయాలని నిర్దేశించారు. ఈ సమావేశంలో డిఇలు, శ్రీయుతులు నంబూరి రామారావు,ఖమ్మం టౌన్, సిహెచ్ నాగేశ్వరరావు, ఖమ్మం రూరల్, యల్ .రాములు, సత్తుపల్లి, డి ఈ టెక్నికల్, చిన్న బాబురావు, డిఇ కన్స్ట్రక్షన్ హీరాలాల్, డి ఇ, ట్రాన్స్ఫార్మర్స్ బద్రుపవార్, సీనియర్ అకౌంట్స్ ఆఫీస్ శ్రీధర్ గార్లు మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య,సంరక్షణ ఐసిడిఎస్ లక్ష్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి



**కల్లూరు, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** అంగన్వాడి చిన్నారుల పూర్వ ప్రాథమిక విద్య, సంరక్షణ ఐసిడిఎస్ లక్ష్యం అని కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి అన్నారు. కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ 1,2 అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ఈసీసీ డే కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల శారీరక , సామాజిక, వ్యక్తిగత, భావోద్వేగ,మేథో వికాసం, సృజనాత్మకత, భాషాభివృద్ధి తదితర అంశాలతో పాటు సర్వతో ముఖాభివృద్ధి పై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. 2024 -25 విద్యా సంవత్సరం అంగన్వాడి కేంద్రానికి వచ్చే 3 నుంచి 5 సంవత్సరాల లోపు పిల్లలు అభివృద్ధిని పరిశీలించి, పర్యవేక్షించి ప్రగతి పత్రం రూపొందించి తల్లులకు అందజేశారు. తల్లుల సమావేశం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య,సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు శ్రీ లక్ష్మి, విజయలక్ష్మి ఆయాలు కల్పన,సుజాత తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారికి ఇమ్మడి తోరణాన్ని బహుకరించిన డాక్టర్ ఇమ్మడి ప్రసాద్



**సత్తుపల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ ఇమ్మడి ప్రసాద్ కాకర్లపల్లి రోడ్ లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రూ..55 వేల విలువగల తోరణం ను శనివారం ఇమ్మడి రంగారావు వారి కుమారుడు ప్రసాద్ స్వామి వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించి,ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు.అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల శ్రీనివాసరావు, దోసపాటి ప్రసాద్,భక్తులు ఉన్నారు.

## సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొడుగులు వితరణ



**సత్తుపల్లి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణం లోని రోడ్డు పక్కన పేద దినసరి వ్యాపారస్తులకు 5 స్టాండ్ గొడుగులు అందించారు. వీరు చుట్టుపక్కల గ్రామాల నుంచి సైకిల్ పై రోడ్డు పక్కన పళ్ళు అమ్ముకునే పేదవారు, ఎండలో ఇస్త్రీ బండి వేసుకునే వారు, యాక్సిడెంట్ అయ్యి పని చేసుకోలేని పరిస్థితిలో రోడ్డు పక్కన కొబ్బరిబండాలు అమ్ముకునే వ్యక్తికి, వ్యాపారస్తులు అయినప్పటికీ గొడుగు కొనుక్కోలేని పరిస్థితిలో ఎండాకాలం అవడం వల్ల ఎండకు ఇబ్బంది పడుతున్న వారి పరిస్థితి గమనించి సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ డాక్టర్ కొనకళ్ల సుధారాణి ఐదుగురికి స్టాండ్ గొడుగులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా తమకు గొడుగులు లు అందజేసిన సుధారాణికి దినసరి వ్యాపారులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాద్యుయేషన్ డే..

## హాజరైన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక మమత వైద్య,దంత,నర్సింగ్ కళాశాలల గ్రాడ్యుయేషన్ డే ఈరోజు మమత క్యాంపస్ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు,కాళోజి నారాయణరావు వైద్య యూనివర్సిటీ వైస్ ఛాన్సులర్ పీవీ నందకుమార్ రెడ్డి గారు,పువ్వాడ నాగేశ్వరరావు గారు హాజరయ్యారు. మాజీ మంత్రి పువ్వాడ మాట్లాడుతూ మమత వైద్య సంస్థలు స్థాపించి ఎంతో మందిని డాక్టర్లను చేయడం ఎంతో గర్వకారణంగా ఉందని అన్నారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సులర్ పీవీ నంద కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ ఖమ్మంలో మమత సంస్థలు నెలకొల్పి ఎంతో మంది వైద్య విద్యార్థులను అందిస్తునందుకు అభినందనలు తెలిపారు. పువ్వాడ ఉదయ్ కుమార్,జయశ్రీ గార్ల కుమారుడు నరేన్ రాజ్ ఈరోజు గ్రాడ్యుయేట్ పట్టా అందుకున్నారు. ఈ గ్రాడ్యుయేషన్ డే లో 360 మంది వైద్య విద్యార్థులు 190 మంది దంత విద్యార్థులు 100 మంది



నర్సింగ్ విద్యార్థులు గ్రాడ్యుయేట్ పట్టాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మమత ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్లు పువ్వాడ నయన్ రాజ్,నరేన్ రాజ్, ప్రిన్సిపాల్స్ అనురాధ, వెంకటేశ్వర రావు,కృష్ణ వైష్ణవి పాల్గొన్నారు.

## పెహల్గాం ఉగ్రదాడిని ఖండిస్తున్నాం

### ఉగ్ర మూలలను అంతం చేస్తేనే దేశానికి పౌరులకు రక్షణ

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తోటకూరి. రాజశేఖర్



**కూసుమంచి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** పెహల్గాం లో పౌర సమాజం పై ఉగ్రవాదుల దాడి ఆమానుశమని ఈ దాడిని హత్యకాండను ఖండిస్తున్నామని కూసుమంచి మండల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి. రాజశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. పెహల్గాం ఉగ్రదాడిపై వారు స్పందిస్తూ ఈ విధమైన దాడులు అత్యాకాండ హింసాత్మక చోటు చేసుకోవటం బాధాకరమని దీనిపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వివరించాలని ఉగ్రవాదాన్ని తుద ముట్టించి ప్రజలకు మనోధైర్యం కల్పించాలని కోరారు. ఉగ్రము మూలాలను అంతం చేస్తేనే దేశానికి దేశ పౌరులకు రక్షణ ఉంటుందని పేర్కొన్నారు. దేశ ప్రజల ప్రాణ భద్రతకు మరింత కఠితమైన చర్యలు చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని సూచించారు. అమాయక ప్రజలను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేది ఏమిటని ప్రశ్నించారు. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి వారు సంతాపం ప్రకటించారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## భారత్ సమ్మిట్ సమావేశాలలో న్యాయ్ పత్ ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించిన భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో జరుగుతున్న భారత్ సమ్మిట్ 2025 సమావేశాలలో న్యాయ్ పత్ (Path Of Justice) ఫోటో ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ,మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్,పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ఎంపీలు ఎమ్మెల్యేలు మరియు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# పశు వైద్యుల సేవలు చాలా గొప్పవి

(మొదటి పేజీ తరువాయి..)

వస్తే రైతులు, పశుపోషణ, అనుబంధ రంగాలతో నిలద్రొక్కుకునే వారని తెలిపారు. బ్రిటిష్ వారు వచ్చాక, వాణిజ్య వ్యవసాయం వైపు మొగ్గుజూపి, స్థానిక వ్యవసాయాన్ని నాశనం చేసి, సాంప్రదాయం మెల్ల మెల్లగా తగ్గుతూ వచ్చిందని అన్నారు. ఆహార భద్రతను నిర్ధారించడం, జూనోటిక్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నిరోధించడం, జంతువుల ఆరోగ్యం, శ్రేయస్సు ను ప్రోత్సహించడంలో పశువైద్య నిపుణుల గొప్ప బాధ్యతను గుర్తించడం కోసం ఈ రోజు వేదికగా ఉంటుందన్నారు. పశువైద్యులు చేసే పని ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమాజాన్ని పశు సంవర్ధక శాఖ కాపాడుతుందని కలెక్టర్ తెలిపారు. సమాజంలో ఉన్న మూగజీవాలపై పశువైద్యులు చూపే దయ, కరుణ, మిగతా వారిలో ఉంటే, గొడవలు, కోపాలు సమాజంలో వుండేవి కావన్నారు. వ్యవసాయం, సమాజాన్ని ఆదుకునే శాఖకు రైతుల తరఫున కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. పశుసంవర్ధక శాఖను ఆదుకునే బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉందని, గ్రామీణ పశుకేంద్రాల్లో టాయిలెట్ల నిర్మాణం చేస్తామని, కావాల్సిన పరికరాలను అందజేస్తామని కలెక్టర్ అన్నారు. సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రపంచంలో వ్యవసాయం సబ్సిడీలపై ఆధారపడివున్నదని, వ్యవసాయ అనుబంధ రంగాలకు మన దేశంలో ఊతం ఇచ్చి, అభివృద్ధి పరిస్తే, ప్రపంచంలో వ్యవసాయంతో అభివృద్ధి చెందిన దేశంగా మన దేశం నిలుస్తుందని కలెక్టర్ అన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక అధికారి డా. కె. వెంకటనారాయణ, జిల్లాలో పశు సంవర్ధక శాఖ పరిస్థితి, చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకుని పశువైద్యులు ప్రతిజ్ఞ చేశారు.



అంతకుముందు జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్‌లో ఉగ్రదాడికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ప్రపంచ పశువైద్య దినోత్సవం పురస్కరించుకొని చేపట్టిన రక్తదాన శిబిరంలో పశువైద్యులతో పాటు, జిల్లా కలెక్టర్ కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా. వెంకటేశ్వర్లు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురంధర్, పశువైద్య శాఖ సహాయ సంచాలకులు డా. శ్రీరమణి, రాష్ట్ర పశువైద్యుల సంఘం అధ్యక్షులు డా. రమేష్ బాబు, పశువైద్య అధికారుల సంఘం అధ్యక్షులు డా. శ్రీనివాస శెట్టి, ఏడి లు డా. కిషోర్, డా. ప్రదీప్, డా. ఉపేందర్, డా. రాజా, వెటర్నరీ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలులో రైతులుకు ఇబ్బందులు కలిగించవద్దు

**రహదారుల వెంట ఎక్కడ చూసిన దాన్యం రాశులు ఉన్నాయి**

**నేటి వరంగల్ సభను విజయవంతం చేయాలి**

**పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి**

**నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... కొనుగోలు లో జాప్యం వలన ఎక్కడి ధాన్యం అక్కడే నిలిచిపోయాయని అన్నారు. ఏ రహదారి అధికారులు దృష్టి సారించి వేగవంతంగా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆదివారం జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవం సభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనివినీ ఎరగని రీతిలో సభజరుగబోతుందని అన్నారు. పాలేరు నుంచి 15 వేల మంది తరలిపోతున్నారని అన్నారు. ఈ సభ



ఆరంభం మాత్రమేనని అన్నారు. గతంలో పాలన ను ప్రజలు మొచ్చుకుంటున్నారని అన్నారు. ఈ ‘ సమావేశంలో మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీనివాస్, అనగాని నరసింహారావు, కోటి శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, షేక్ హుస్సేన్, కాసాని నాగేశ్వరరావు, మాదాసు ఆదాం, ఎస్.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఆర్.ఓ.ఆర్. - భూ భారతి చట్టంతో సమస్యలు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**డిజిపిఎస్ సర్వేతో నూతన భూ కొలతలు**

**కొనిజర్లలోని శ్రీరామ కళ్యాణ మండపంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్.ఓ.ఆర్. భూ భారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం కొనిజర్ల మండల కేంద్రంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో నిర్వహించిన తెలంగాణ భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసు నాయక్తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి భూమి స్వభావం, కొలతలు, ఎక్కడ ఉంది తేలితేనే భూ సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని, వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. 1910 నుంచి 1930 వరకు నైజాం కాలంలో భూ సర్వే జరిగిందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం సర్వేతోనే సాధ్యం అవుతుందని, భూ సర్వేను భూ భారతి చట్టంలో పొందుపర్చడం జరిగిందని అన్నారు. జి.పి.ఎస్. సాంకేతికతతో కూడిన యంత్రాలతో సర్వే చేపట్టడం జరుగుతుందని, ప్రతి గ్రామానికి సర్వేయర్లను కేటాయించి సర్వే పూర్తి చేస్తామని, మండలంలో సర్వేయర్ సర్వే సరిగా జరిగినట్లు ధృవీకరణ జరుపుతారని అన్నారు. భూమి కొలతలు, ఎక్కడ ఉందో తెలిసిన తర్వాత యాజమాన్య హక్కు తేల్చాల్సి ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో సుమారు లక్ష పైగా సాదా బైనామా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీరికి పట్టాలు అందించేందుకు భూ భారతి చట్టంలో సౌలభ్యం కల్పించామని అన్నారు. వారసత్వ భూములకు రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ చేసే ముందు తప్పనిసరిగా కుటుంబ సభ్యులందరికీ నోటీసులు జారీ చేయాలని, తర్వాత మాత్రమే భూ హక్కుల బదలాయింపు జరగాలని కొత్త చట్టంలో చేర్చుకున్నామని, దీని వల్ల వివాదాలకు తావు లేకుండా ఉంటుందని అన్నారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునేందుకు గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, భూ భారతి చట్టం ప్రకారం రెవెన్యూ కోర్టులను ప్రవేశ పెట్టిందని అన్నారు. నిర్దేశిత సమయంలో ప్రజలకు సేవలు అందేలా చట్టంలో అధికారులపై బాధ్యత పెట్టడం జరిగిందని అన్నారు. భూ హక్కుల రికార్డు మ్యుటేషన్ దరఖాస్తులను 30 రోజుల లోగా పూర్తి చేయాలని, చేయని పక్షంలో దరఖాస్తు ఆటోమేటిక్ గా ఆమోదం పొందుతుందని అన్నారు. నూతన భూ భారతి చట్టంపై రైతులు అవగాహన పెంచుకోవాలని, చట్టం ప్రకారం మనం దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం త్వరగా సాధ్యం అవుతుందని అన్నారు. గతంలో ఏమైనా సవరణలు చేయాలంటే సివిల్ కోర్టుకు వెళ్ళాల్సి ఉండేదని అన్నారు. చట్టంలో తహసీల్దార్, ఆర్డీవో, జేసీ, కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ కోర్టులు వుంటాయని, సమస్యలు రెవెన్యూ కోర్టులో త్వరితగతిన పరిష్కారం అవుతాయని అన్నారు. తెల్ల కాగితాలపై




కొనుగోలు చేసిన సాదా బైనామా భూముల పట్టాలు అందించాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల పరిష్కారంపై ధరణిలో అవకాశం లేనందున హైకోర్టు స్టే విధించిందని, 9 లక్షల 24 వేల పెండింగ్ సాదా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆర్డిఓలకు బాధ్యతలు అందించిందని అన్నారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రాజకీయాల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమం ఇది కాదని, రైతాంగానికి భూ సమస్యల పరిష్కారం, భూ హక్కులు కల్పించే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని అన్నారు. భూ హక్కులపై రైతులకు ఉన్న అభద్రత తొలగించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం అనుభవదారు కాలం తొలగించి చిన్న రైతుల పొలాలను ఆసాములకు అప్పగించిందని, నేడు ఆ రికార్డులను భూ భారతి ద్వారా సరి చేస్తామని అన్నారు. గతంలో ఉన్న విఆర్ఓ వ్యవస్థ, అనుభవ దారు కాలం మళ్ళీ వస్తుందని, ఎప్పుడైనా తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి పహాణి రాసి తీసుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. భూ భారతి చట్టంపై ప్రజలు అందించిన సూచనలు కూడా తీసుకొని అవసరమైన మార్పులు తీసుకుని వస్తామని అన్నారు. రైతులు ఆర్థికంగా బలపడాలని రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు, రూ. 500 బోనస్ అందజేస్తున్నదని తెలిపారు. 2 లక్షల వరకు ఋణాలున్న రైతులకు రుణమాఫి చేశామన్నారు. నియోజకకర్గంలో పోడు భూములకు పట్టాలు ఇచ్చిన వారికి వ్యవసాయం కొరకు 5 వేలకు పైగా బోర్లు వేయించినట్లు అన్నారు. ఇంకనూ పోడు భూములకు దరఖాస్తులు మిగిలివుంటే, పరిశీలించి పరిష్కారం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ రైతుపక్షపాతి అని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ జి. నరసింహారావు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. భూ భారతి చట్టంలోని కీలక అంశాలు, రికార్డుల్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ ప్రక్రియ, వారసత్వ భూముల మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమగ్రంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మండల తహసీల్దార్ రాము, ఎంపిడివో రోజారాణి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలి

**కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. సాయి**



**కూసుమంచి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** ఎండలు అధికంగా ఉన్నందున వడదెబ్బకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ . సాయి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువగా మంచినీరు త్రాగాలని ఓఆర్ఎస్ ద్రవం తీసుకోవాలన్నారు. ఇంట్లో నిమ్మకాయలు, చక్కెర, ఉప్పు కలిపి ద్రావణం తయారుచేసుకొని తీసుకోవాలి అన్నారు. మజ్జిగ ఎక్కువ నీరు ఉన్నటువంటి , పుచ్చకాయ, కర్బుజా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని ఆయన అన్నారు .ప్రయాణ సమయంలో నీరు వెంట తీసుకొని వెళ్లాలని, తేలికపాటి తెల్లటి దుస్తులు ధరించాలని సూచించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ, గొడుగు ఉపయోగించుకోవాలని వారు అన్నారు. సాధ్యమైనంత వరకు 12 గంటల నుంచి నాలుగు గంటల వరకు ఎండలు తిరగవద్దని వారు తెలిపారు. అధిక జ్వరం వాంతులు కళ్ళు తిరగటం నీరసం వంటి లక్షణాలు ఉంటే వారి దెబ్బ తగిలిందని గుర్తించి వెంటనే వారు దుస్తులు వదులు చేసి చల్లటి ప్రదేశాలు తీసుకువెళ్లాలి అని అన్నారు. మండలంలో వివిధ గ్రామాలలో ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్లో ఆశా కార్యకర్త వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ భక్తాంజ నేయ స్వామి ప్రధమ వారోత్సవ వేడుకలు



**కూసుమంచి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలం కిష్టాపురం గ్రామం లో భక్తాంజనేయ స్వామి గుడినందు ధ్వజస్తంభ ప్రతిష్ట చేసి ప్రధమ వార్షికోత్సవ సందర్భంగా కలశ పూజ, పుణ్యా వచనం పూజ, వాస్తు పూజ,అష్టదిక్పాలక పూజ, నవగ్రహ పూజతో పాటు ధ్వజస్తంభనికి జలాభిషేకాలు, గ్రామం లోని బొడ్రాయికి అభిషేకాలు శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకాలు గంద సింధూర పూజ ఆకు పూజలు గుడి పూజారి అయిన బాలాజీ అర్చకుల చేతిమీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొన్నది మహిళలు జలబిందలతో కోలాటాలతో, మెండుగా స్వామి వారి పూజలు నిర్వహించారు.పందిరి శ్రీనివాస్ రెడ్డి వల్లపు వల్లపు ప్రశాంత్ కొక్కిరేణి సురేష్ గ్రామ ప్రజలు సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల వెంకటరెడ్డి,తంగళ్ళ నాగరాజు, ముదిరెడ్డి కేశవరెడ్డి,కంచర్ల లింగారెడ్డి,పందిరి భూపాల్ రెడ్డి, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులకు మట్టా ఆశీర్వాదం



**సత్తుపల్లి, ఏప్రిల్26(ప్రజా జ్యోతి) :** పట్టణానికి చెందిన గుడిపాటి బాలస్వామి దేవమణి వారి కుమార్తె జశ్విత,మధుసూదన్ రిసెప్షన్ పట్టణంలో జే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై,,నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందించారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో కమల్ పాషా,గ్రాండ్ మౌలాలి, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,ఆర్టీసీ ఉద్యోగులు ఉన్నారు.

## గ్రామ సమాఖ్య పాలకవర్గాలు ఎన్నిక



**నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** మండలం లోని బైరవునిపల్లి గ్రామ సమాఖ్య సంఘ, చైతన్య గ్రామ సమాఖ్య ల పాలకవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం గ్రామంలో జరిగిన సమావేశంలో నూతన కమిటి ఎన్నిక జరిగింది. ఓం సాయి గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిగా బొమ్మ కవిత, ఉపాధాక్షురాలు గా గండు మౌనిక, కార్యదర్శి గా బాలేబోయిన దివ్యశ్రీ, ఉప కార్యదర్శి గా బారిన సుజాత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా సంఘ చైతన్య గ్రామ సమాఖ్య అధ్యక్షురాలిగా మల్లేబోయిన పుష్ప, ఉపాధ్యాక్షురాలిగా కుక్కల మణేమ్మ, కార్యదర్శి గా ఆలేటి శ్రీలక్ష్మి. సహాయ కార్యదర్శి గా పూజల భాగ్యమ్మ, కోశాధికారి గా పొట్టపింజర రజని, లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో ఐకేపీ సీసీ లు వెంకట్రావమ్మ, పెద్దపాక వెంకటేశ్వరరావు, వీఓఏ లు మరికంటి శైలజ. బీ.నాగలక్ష్మి, గ్రాపు లీడర్లు పోలంపల్లి సునీత, చల్ల ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.!

## ఒక్క రోజే 403 దరఖాస్తులు..

**నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతి రెవిన్యూ సదస్సులకు దరఖాస్తులు పోటేతుత్తున్నాయి. శనివారం మండలంలోని పైనంపల్లి, మోటాపురం, శంకరగిరితండా గ్రామాలలో జరిగిన సదస్సుకు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. వివిధ సమస్యల పై రైతులు దరఖాస్తులు అందించారు. పైనంపల్లిలో 200, మోటాపురం-103, శంకరగిరితండా-100 దరఖాస్తులను అందించారు. వీటిలో ఎక్కువగా సాదా బైనామా దరఖాస్తులు అధికంగా ఉన్నాయి. ఈ సదస్సు లను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం. రాజేశ్వరి పరిశీలించారు. రైతుల వద్ద కు వెళ్లి దరఖాస్తుల ఏ అంశాల పై ఇస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ లు వి.వెంకటేశ్వర్లు, తఫ్జల్ హుస్సేన్, డిప్యూటీ తహాశీల్దార్ ఇమ్రాన్, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ఆలస్యం మధుసూధన్రావు, అల్లం రవి, పైనంపల్లి, మోటాపురం సోసైటీ చైర్మన్ లు నాగుబండి శ్రీనివాసరావు, బాగం హేమంతరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించాలి

### పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక సెక్టార్ ఆఫీసర్లకు అప్పగించిన భాధ్యతలు సక్రమంగా నిర్వహించాలని తద్వారా శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సెక్టార్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. శనివారం పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న సెక్టార్ ఇంచార్జి పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సెక్టార్ పోలీసింగ్ ద్వారా నేరాలు అడ్డుకోవడంతో పాటు... ఎప్పుడు, ఏక్షణమైనా మేమున్నామని ప్రజల్లో భరోసా కల్పించాలని అన్నారు. ముఖ్యంగా గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. ప్రతి కేసు విచారణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధిపధకాలలో భాగంగా నిర్వహించే పలు కార్యక్రమాలలో ఎటువంటి ఆటంకాలు, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయ సహకారం అందించాలని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని అన్నారు. ముఖ్యంగా చిన్న చిన్న భూమి వివాదాలు సైతం పెద్ద సమస్యగా తలెత్తే ఆవకాశం వుంటుంది కాబట్టి స్థానిక అంశాలపై పూర్తి అవగాహన వుండాలని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం



స్థానికులకు అవగాహన కల్పించి ప్రోత్సాహించాలని అన్నారు. విజబుల్ పోలీసింగ్,పోలీస్ పెట్రోలింగ్ మరింత పకడ్బందిగా అమలు చేయడం ద్వారా నేరాలు నియంత్రణలో వుంటాయని అన్నారు. సున్నిత అంశాలపై తగు జాగ్రత్తలుతీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పెర్కొన్నారు. ఏదైనా సమస్యలు వుంటే స్టేషన్ హౌస్ ఆఫీసర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రాత్రివేళలో నిర్మానుష్య ప్రాంతాలలో గస్తీ పంచాలని, పలు ప్రాంతాలలో ఆసాంఘీక కార్యాకాలపాలపై క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని ఆదేశించారు. రాత్రి సమయంలో ఎటిఎం సెంటర్లు, బ్యాంకులనుసందర్శించాలని, బస్స్టాండు, రైల్వే స్టేషన్ల పరిసరాలలో తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ రవీందర్ రెడ్డి,సిఐ స్వామి పాల్గొన్నారు.

# మే డే కార్యక్రమాన్ని విజయవంతం చేయడం...!

### చలమాల విఠల్ రావు: సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు

### అమరుల స్ఫూర్తితో ఐక్యవు పోరాటాలను ఉధృతం చేద్దాం!

### నయా ఉదారవాద విధానాలను ప్రతికటిద్దాం!!

**పెనుబల్లి, ఏప్రిల్ 26 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం వియం బంజర్ సెంటర్ నందు బజార్ హమాలి ముఠా, భవన నిర్మాణ కార్మిక సంఘం, వెజిటబుల్స్ ,ఫ్రూట్స్ యూనియన్, రిక్షా కార్మిక సంఘం, ఆధ్వర్యంలో జరిగిన జనరల్ బాడీ సమావేశాలలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు పాల్గొని మాట్లాడుతూ, మే డే అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యతకు స%శీ%కేతం. కార్మిక వర్గ విజయానికి చిహ్నం. కార్మిక వర్గ ప్రతిఘటవ్వాలనే ఎనిమిది గంటల పని దినం చట్టం చేయబడిందని ఆయన అన్నారు. 2025 మే ఒకటవ తేదీన జరిగే 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవం. మే డే సందర్భంగా కార్మిక ఉద్యోగ పోరాడే ప్రజలందరికీ సీఐటీయూ స్వాగతం పలుకుతుందని చలమాల విఠల్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మిద్దె స్వామి, అన్నపురెడ్డి




లక్ష్మయ్య, గుజ్జ వెంకటేశ్వర్లు, భవన నిర్మాణ సంఘం నాయకులు కొప్పుల గోవిందరావు, అంబోది శ్రీనివాసరావు అలియాస్ (బుడ్డియ్య ), దొంతు మాధవ, సుధాకర్, చందు, నాగరాజు, ఫ్రూట్స్ అండ్ వెజిటబుల్స్ యూనియన్ నాయకులు మల్లెల నరసింహారావు, రమేష్, మెకానిక్ యూనియన్ నాయకులు ఎం.డి. యూసఫ్, చారి, తదితరులు పాల్గొన్నారు. మేడే కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించాలని అందరూ నిర్ణయం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

# పహల్గామ్ టెర్రరిస్ట్ దాడికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి, కేంద్ర హెూం మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

### వేజెండ్ల సాయికుమార్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో ఈనెల 22వ తేదీన టెర్రరిస్టుల కాల్పుల్లో చనిపోయినటువంటి అమాయకులైన పర్యాటకుల మృతికి బాధ్యత వహిస్తూ ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షాలు వెంటనే రాజీనామా చేసి తమ నిబద్ధతను చాటుకోవాలని, లేనిపక్షంలో యావత్ దేశానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ భద్రత లోపాలను కపిపుచ్చుకోవటానికి మీడియాను అడ్డం పెట్టుకొని ఈ దేశంలో మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని, పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలకి దేశ సంపదను దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ లేదు అనే నెపంతో గత నాలుగు సంవత్సరాల నుండి ఆర్మీ రిక్రూట్మెంట్ నిలిపివేశారని, సరిహద్దుల్లో సైనికుల కొరత వల్లనే ఈ దాడి జరిగిందని, సమయానికి సైనికులు అక్కడ ఉండి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది



కాదని సాయి అన్నారు. ఇంత పెద్ద దాడి జరిగే వరకు కేంద్ర నిఘా వ్యవస్థలు ఏమి చేస్తున్నాయని, ఇది ముమ్మాటికీ నిఘా మరియు భద్రత లోపమేనని, ఇకనైనా కేంద్ర ప్రభుత్వం మేలుకొని ఇటువంటి పరిణామాలు పునరావృతం కాకుండా చూసుకోవాలని వేజెండ్ల సాయికుమార్ అన్నారు.

# వేడుకగా యస్.బి.ఐ.టి. కళాశాల వార్షికోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి ) :** స్థానిక ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల వార్షికోత్సవం శనివారం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యూనివర్శిటి ప్రొఫెసర్ డా॥ అప్పారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి ప్రొఫెసర్ మాట్లాడుతూ గడచిన సంవత్సరంలో కళాశాల సాధించిన ప్లేస్మెంట్స్ మరియు జాతీయ స్థాయిలో యస్.బి.ఐ.టి. కనబరచిన ప్రతిభను విని సంతోషించానని, భవిష్యత్తు తరం కళాశాల నుంచే రూపుదిద్దుకుంటుందని తెలిపారు. తదనంతరం కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ. ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశ ప్రాముఖ్యమైనదని, విద్యార్థి ఎదుగుదలను ఇది నిర్ణయిస్తుందని తెలిపారు. కావున విద్యార్థులు క్రమశిక్షణతో లక్ష్యాన్ని నిర్దేశించుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని సూచించారు. కళాశాల సెక్రటరీ అండ్ కర స్పాండెంట్ డా॥ జి. ధాత్రి మాట్లాడుతూ అటనామస్ హెూదా కలిగిన తమ కళాశాల విద్యార్థులకు అన్ని విధాల తోడుంటుందన్నారు. ఆధునిక ల్యాబ్స్, లైబ్రరీ, అనుభవం కలిగిన అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని తెలిపారు. విద్యార్థిగా అడుగు పెట్టిన ప్రతి ఒక్కరికి ప్లేస్మెంట్ వచ్చేలా కృషి చేస్తునట్లు తెలిపారు. తల్లి దండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా ప్రణాళికలు సిద్ధంచేసామని పేర్కొన్నారు. మొదటి సంవత్సరం నుండే కోడింగ్, ఆప్టిట్యూడ్ పై శిక్షణను అందిస్తునట్లు వెల్లడించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా॥ జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్, ఐ.సి.టి. అకాడమి, హనీవెల్,



మాంగో డిబి, ఐ.బి.యమ్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలతో తాము అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకొని విద్యార్థులకు శిక్షణను ఇప్పిస్తునట్లు తెలిపారు. తమ కళాశాల కేవలం డిగ్రీల కోసం కాకుండా పూర్తి స్థాయి ఇంజనీర్లను అందించటానికి అన్ని విధాలా కృషి చేస్తునట్లు తెలిపారు. ప్లేస్మెంట్లలో మహా నగరాలకు దీటుగా నిలిచామని వారు వివరించారు. కళాశాల వార్షికోత్సంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. వారు ప్రదర్శించిన బ్రేక్, సోలో, క్లాసికల్ నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డిలు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# సీజ్ చేసిన వాహనాల వేలం

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఇందుమూలంగా తెలియ చేయునది ఏమనగా, మద్య నిషేధ మరియు అబ్కారి శాఖ, ఖమ్మం జిల్లా ద్వారా వివిద గంజాయి కేసులలో పట్టుకొని సీజ్ చేసిన (18) వాహనములను ది. 06-05-2025 న వి డి ఓ ఎస్ కాలనీ, సమీకృత కూరగాయల మార్కెట్ ప్రక్కన గల మద్య నిషేధ మరియు అబ్కారి స్టేషన్, ఖమ్మం నందు వేలము వేయబడును. ఆసక్తి గలవారు, మద్య నిషేధ మరియు అబ్కారి స్టేషన్, ఖమ్మం -1 ప్రాంగణంములో వున్న వాహనములను పరిశీలించి, సంబదిత వివరముల కొరకు జిల్లా మద్య నిషేధ మరియు అబ్కారి అధికారి, ఖమ్మం కార్యాలయము లో సంప్రదించ గలరు. ఆసక్తి వున్న వారు పై వేలములో పాల్గొనగలరు.

# ముఖ్యమంత్రి తినే బియ్యమే మీరూ తింటున్నారు

## అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీకి తెలుసు

## జై బాపు.... జై భీమ్....జై సంవిధాన్ కార్యక్రమంలో వక్తలు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఏదులాపురం మున్సిపాలిటీ ఇందిరమ్మ ప్రభుత్వం అందరినీ సమానంగా చూస్తుందని.... ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఏ బియ్యం ఐతే తింటున్నారో అదే సన్న బియ్యం అన్ని వర్గాల ప్రజలు తినాలనే సంకల్పంతో రేషన్ షాప్ ల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వచ్చిందని జై బాపు .... జై భీమ్... జై సంవిధాన్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పి. అనిల్ కుమార్, పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల కో ఆర్డినేటర్ మల్ రెడ్డి రామ్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా లో శనివారం రాత్రి జై బాపు... జై భీమ్... జై సంవిధాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి చేయడమే తెలుసని... చేసింది చెప్పుకోవడం తెలియదు అన్నారు. గతంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ , దేశంలో ప్రస్తుతం ఉన్న బీజేపీ ప్రభుత్వాలు చేసింది తక్కువ అయినా తమకు ఉన్న సామాజిక మాధ్యమాల్లో అది చేశాం, ఇది చేశాం అని గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఆ రెండు ప్రభుత్వాలు ఒకటేనని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఆరు గ్యారంటీల హామీ అమలు విడతల వారీగా అమలవుతుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి వాటిని బుట్ట దాఖలు చేసిందని పేర్కొన్నారు. దేశ ప్రజలకు న్యాయం చేయాలని సంకల్పంతోనే జై బాపు... జై భీమ్.... జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్యోదేశాన్ని గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యక్రమానికి హాజరైన వారికి సూచించారు. ఈ సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇటీవల జరిగిన కాశ్మీర్ పహల్గామ్ ఘటనను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, చైర్మన్లు, వైస్ చెర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల పిరికిచర్య

**నేలకొండపల్లి, ఏప్రిల్ 26 ప్రజా జ్యోతి :** కాశ్మీర్ లో టూరిస్టుల పై ఉగ్రవాదుల దాడి ని నిరసిస్తూ శనివారం రాత్రి మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు... ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి నివాళులుఅర్పించారు. ఉగ్రవాదులు అమాయకులను కాల్చి చంపటాని పిరికిపంద చర్య అన్నారు. కాశ్మీర్ లో తీవ్రవాదం ను నిర్మూలించేందుకు ప్రభుత్వం కు శక్తి లేదా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, నాయకులు రమేష్, భద్రయ్య, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, సూరేపల్లి రామారావు, వంగవీటి నాగేశ్వరరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, దోసపాటి శేఖర్ యడవల్లి నాగరాజు పాల్గొన్నారు.



# పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు : పోలీస్ కమిషనర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ( ఎస్బిటిఇటి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డిప్లొమా రెగ్యులర్ సి -21 స్కీమ్ 4వ,5వ, 6వ తరగతి సెమిస్టర్స్ మరియు సి -24 స్కీమ్ %××% సెమిస్టర్, %జు=%-2020 మొదటి సంవత్సరం,రెండవ సంవత్సరంఎండ్ పరీక్షలు, (ఏప్రిల్ -2025 ) సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఏప్రియల్ 28 ఉదయం 7:00 గంటల నుండి మే 3 సాయంత్రం 7:00 గంటల వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరిక్షలు జరిగే సమయంలో అయా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక కేంద్రంలో ఉన్న మోడీ బిజెపి ఆర్ఎస్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే 20వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సి వెంకటేష్ డి శ్రీనివాసరావుపిలుపునిచ్చారులి. శనివారం ఖమ్మం నగరంలో హమాలీ జనరల్ బాడీ సమావేశంలో వారుపాల్గొని మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ ఆర్ఎస్ఎస్ బిజెపి ప్రభుత్వం ఆదానే అంబానీలకు ప్రభుత్వ పరిశ్రమలను అప్పనంగా కట్టబెడుతుందని వారు విమర్శించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ పేరుతోటి కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గాలకు కట్టపెట్టడం వల్ల కార్మికులను ఉద్యోగాల నుండి బలవంతంగా తొలగిస్తున్నారని ఫలితంగా వారు నిరాశ్రయులవుతున్నారని కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారుఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వారు డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని పని భద్రతను కల్పించాలని వారు డిమాండ్



చేశారు . పెరుగుతున్న ధరలు కనుగుణంగా కార్మికుల వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం వారు డిమాండ్ చేశారు. లిఈ కార్యక్రమంలో టి యు సి ఐ ఖమ్మం ఏరియా అధ్యక్షులు ములకలపల్లి లక్ష్మీనారాయణ ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ భానోత్ రవి బి రమేష్, కే శ్రీను కే తిరుపయ్య శోభన్ కృష్ణ బజార్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కందాల

(మొదటి పేజీ తరువాయి..)

వరంగల్ సభకు అధిక సంఖ్యలో తరలి రండి : జిల్లా పార్టీ అధ్యక్షుడు తాతా మదు మాట్లాడుతూ 27 న జరిగే వరంగల్ రజితోత్సవ సభకు అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని, సభ ముగిసిన అనంతరం జాగ్రత్తగా అందరూ ఇంటికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షులు బానోత్ రవి (ఆర్మీ రవి), మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మాజీ పంచ నాయక్, భారావత్ శంకర్, కృషిదర్ రెడ్డి, బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి, సీనియర్ నాయకులు అంగిరేకుల రమణ రావు, అనపర్తి కొండలు, నందిపాటి లక్ష్మీనారాయణ, అంగిరేకు ఉపెదర్, ఈడబోయిన ఉపేందర్, కుమ్మరి కుంట్ల అప్పయ్య, సందు రాజు, యువ కార్యకర్తలు, సాయి విజయ్, యశ్వంత్, మహేష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నం భారతమ్మ భౌతికయానికి నివాళులర్పించిన పలువురు నేతలు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజాజ్యోతి :** మండల పరిధిలోని కేశ్వాపురం గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఉన్నం వీరయ్య సతీమణి స్వాతంత్ర సమరయోధురాలు ఉన్నం భారతమ్మ 85 సంవత్సరాలు శనివారం ఉదయం 6 గంటలకు అనారోగ్యంతో మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు దొండేటి ఆనందరావు, సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు, గుర్రం అచ్చయ్య, కూసు అప్పారావు, ఎడ్లపల్లి నవీన్, రాయల రాజా, తాత రవీందర్, ఉన్నం భారతమ్మ బౌతికయానికి సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆమె కుమారులు పొన్నం సురేందర్, ఉన్నం శ్రీనివాసరావు, ఉన్నం రమేష్ గ్రామస్తులు వివిధ రాజకీయ పార్టీలు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో రేపు విద్యుత్ అంతరాయం

### ఎలక్ట్రికల్ ఇంజనీర్ రామల భాస్కర్ రావు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో భవిష్యత్తులో కరెంటు అంతరాయాన్ని నివారించేందుకు విద్యుత్ తీగల మరమ్మతులు, అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మల నరికివేత, లైన్లలో సమస్యలను పరిష్కరించడానికి ఆది వారం ఉదయం 8 గం నుండి 12:00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది కావున మండల కేంద్ర వినియోగదారులు సహకరించాలని ఎలక్ట్రికల్ ఇంజనీర్ రామల భాస్కరరావు తెలియజేశారు.

# వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు

### ఏడీఈ కోక్యానాయక్



**కూసుమంచి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** 100కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుతో గ్రామంలో లోవోల్టేజీ సమస్య తీరుతుందని కోక్యానాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని అరుణ ఎస్టేట్ లో కొత్తగా ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్‌పార్మర్‌ను ఏడీఈ కోక్యానాయక్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉష్ణోగ్రతలు పెరుగుతుండడంతో నగరంలో విద్యుత్ వినియోగం పెరుగుతున్నది. ఏప్రిల్ నెలకు ముందే విద్యుత్ డిమాండ్ పెరుగుతుందన్నారు. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్‌తో వేసవిలో విద్యుత్ అంతరాయం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిమాండ్‌కు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.డిమాండ్ ఎక్కువగా ఉన్న లైన్లలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేశామని లో వోల్టేజీ సమస్యను పూర్తిగా అధిగమించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్,లైన్ ఇన్స్పెక్టర్ పుల్లయ్య, జేఎల్ఎం బాలాజీ,నెల్లూరి సత్యనారాయణ, అర్వపల్లి వెంఖటేశ్వర్లు, కందుల వెంకన్న,విధ్యుత్ సిబ్బంది శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్రికా విలేకరి పై ఫిర్యాదు చేసిన విలేకరులు

### ప్రెస్ క్లబ్ గ్రూపులో అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణలకు కారణమే

### విలేకరులపై దండుపాళ్యం బ్యాచ్ అంటూ అసభ్య పదజాలం



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :** హద్దులు దాటిన పత్రిక విలేకరిపై మండల విలేకరులు కలిసికట్టుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తిరుమలాయపాలెం మండలం పత్రికా విలేకరులు గత రెండు నెలల క్రితం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకర్ల సమావేశంలో పత్రిక విలేకరులు ఒకే తాటిపై ఉండాలని, మండలంలో ఒకే ప్రెస్ క్లబ్ గ్రూపు ఉండాలని, మరో ప్రెస్ క్లబ్ గ్రూప్ ఏర్పాటు చేస్తే చట్టారీత్యా చర్యలు తీసుకోవాలని మండలంలోని 30 మంది విలేకరుల సమక్షంలో తీర్మానం చేసుకోవడం జరిగింది. గత రెండు వారాల క్రితం తిరుమలాయపాలెం మండలానికి చెందిన బోడపట్ల సతీష్ మండల విలేకరులను ఉద్దేశించి ఉద్దేశపూర్వకంగానే దండుపాల్యం బ్యాచ్, వసుళ్ళ పర్వం బ్యాచ్ అని అసభ్య పదజాలం వాడుతూ వారి విధులకు ఆటంకం కలిగించి వారి పరువుకు భంగం కలిగించడమే కాక మండల ప్రెస్ క్లబ్ గ్రూపులో అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య ఘర్షణలకు కారణమై మండల ప్రెస్ క్లబ్ యొక్క పరువు భంగం కలిగించడంతో శనివారం తిరుమలాయపాలెం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల విలేకరులు సమావేశం ఏర్పాటు చేసుకొని అందరు కలిసికట్టుగా పత్రికా విలేకరిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే మరి ఇంకెవరైనా ప్రెస్ క్లబ్ నిర్ణయాలను అతిక్రమిస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని తీర్మానం చేయడం జరిగింది.

## రాజారం గ్రామంలో బిఆర్ఎస్ దిమ్మెను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కందాల



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 26, ప్రజా జ్యోతి :** పాలేరు మాజీ శాసనసభ్యులు, కందాల ఉపేందర్ రెడ్డి, తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామంలో బిఆర్ఎస్ దిమ్మను ప్రారంభించి జెండా ను ఆవిష్కరించారు. రేపు వరంగల్‌లో జరిగే రజోత్సవ సభకు మనం అందరం బలమైన జనసమీకరణతో, శాంతియుతంగా హాజరుకావాలని, రాష్ట్రంలో మన పార్టీ మరో మలుపు తిప్పబోతోందని, కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. అనంతరం ఎమ్మెల్సీ జిల్లా పార్టీ అధ్యక్షుడు తాత మధు మాట్లాడుతూ పార్టీ శ్రేణులు కట్టుబడి, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి అని తాత మధు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న, ఉపాధ్యక్షుడు బానోతు రవి (ఆర్మీ రవి), మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి, మంచ నాయక్, రాజారాం గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, సామ వెంకట రెడ్డి, బాణాల బసవ రెడ్డి, ఏర్పుల మల్లయ్య, రంగాపురం రవి, మందుల ఎల్లయ్య, ఏనుగ సురేందర్ రెడ్డి, సామ సురేందర్ రెడ్డి, స్టాలిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాలి

### తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్ రెడ్డి



**తల్లాడ, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి న్యూస్) :** ఈనెల 27వ తేదీన వరంగల్లోని ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నారని తెలిపారు. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గం నుండి భారీగా పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. తల్లాడ మండలలోని అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు 27న ఉదయం బహిరంగ సభకి రావాలని కోరారు. పార్టీ రజతోత్సవ మహాసభ కనివిని ఎరుగని రీతిలోగ్ ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం ప్రజలంతా బి.ఆర్ఎస్ వైపే ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.